

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

సోమవారం,10 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


# ఫలితం దక్కాలంటే..



## అంటూ బెదిరింపులు

## భక్తులను నిలువు దోపిడీకి గురి చేస్తూ వ్రత పురోహితుల దందా



భక్తుల నుంచి బహుమతి పేరుతో అదనపు వసూళ్ళు



భక్తుల నుంచి బహుమతి పేరుతో అదనపు వసూళ్ళు

- అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రతిష్టకు భంగం
- సత్యనికేతన్ సత్రంలో మద్యం బాటిళ్ళు
- అన్నవరం స్వామి గర్భగుడిలో వైదిక ఆలయం నియమావళి పాటించేనా...!
- పళ్ళాల్లో దక్షిణలకే ప్రాధాన్యం- బహుమతి పేరుతో వ్రత పురోహతుల అక్రమ వసూళ్లు
- బరితెగింపులో...ఆలయ అధికారులకు లక్షల్లో వాటాలు !
- ఎండోమెంట్స్ చట్టం ప్రకారం 30 శాతం మాత్రమే పరిమితి... 40 శాతం వ్రత పురోహితులకు కమీషన్ వెనుక మాయ ఏమిటి?
- వ్రతం ఆఖరి నిమిషంలో భూదానం,గోదానం,వస్త్రదానం పేర్లతో భక్తుల దోపిడీతో లక్షలు ఆర్జిస్తున్న వ్రత పురోహితులు
- గత ఈవో ఆజాద్ వ్రత పురోహితులకు జారీ చేసిన సర్క్యులర్
- అప్పుడు తీసుకున్న సంస్కరణల చర్యలు ఏమయ్యాయి?
- నిత్య కళ్యాణ మండపంలో నిస్సిగ్గుగా దోపిడీ
- సీసీ కెమెరాలు వాయిస్ రికార్డర్లు ఉన్నా ఇంత అరాచకమా..!


- మిగతా 2 లో..

మెయిన్‌లో...




భక్తుల నుంచి బహుమతి పేరుతో అదనపు వసూళ్ళు

అన్నవరం సత్యనారాయణస్వామి కొండపై స్వామి సన్నిధిలో వ్రతం చేసిన ఫలితం పూర్తిగా దక్కాలంటే దానాలు చేయాల్సిందేననే విధంగా వ్రత పురోహితులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.. వ్రతం ఆచరించే భక్తుల నుంచి ఆఖరు నిమిషంలో భూదానం, గోదానం, వస్త్ర దానం వంటి కార్యక్రమాల పేర్లతో అదనంగా బహుమతి అంటూ వ్రత పురోహితులు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇవ్వకపోతే ఫలితం దక్కదని బెదిరిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. వ్రతం టిక్కెట్ ధర కాకుండా అదనంగా రూ.500 నుండి రూ.1000 వరకు మైకుల్లో డిమాండ్ చేస్తున్నారని భక్తులు చేబుతున్నారు. భక్తులు వ్రతం కోసం కొనుగోలు చేసే టిక్కెట్ ధరలోనే వ్రత పురోహితులకు చెల్లించవలసిన మొత్తం కలిపి ఉంటుంది. 2021 నుంచి 30 శాతం కమీషన్‌ను 40 శాతానికి పెంచారు. ఇదిఎండోమెంట్స్ చట్టానికి వ్యతిరేకం...మరియు ఆసత్యదేవునికి ఆదాయానికి గండి కొట్టడమే అనే ప్రచారం జరుగుతుంది..అయినా భక్తుల నుంచి వ్రత పురోహితులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. మరోవైపు అంతరాలయ అర్చకులు పళ్ళాలకలెక్షన్లతో హుండీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు ..అన్నవరం సత్యదేవుని ఆలయంలో అర్చకులు- వ్రత పురోహితులు భక్తుల నిలువు దోపిడీపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## శెట్టిబలిజ జాతి ఔన్నత్యాన్ని, ఉనికిని చాటి చెప్పిన వెంకట రెడ్డి

- రాజ్యసభ సభ్యులు పిల్లి బోస్



**అమలాపురం,మేజర్‌న్యూస్** : శెట్టిబలిజ జాతి ఔన్నత్యాన్ని, ఉనికిని సమాజానికి చాటి చెప్పిన మహనీయులు దొమ్మేటి వెంకట రెడ్డి అని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ అన్నారు. స్థానిక వాసర్ల గార్డెన్స్‌లో శెట్టిబలిజ కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శెట్టిబలిజ సంఘం అభివృద్ధికి, హక్కుల సాధనకు ప్రతీఒక్కరూ కృషిచేయాలనిపలువురునాయకులు సూచించారు. అనంతరపలువురు శెట్టిబలిజ రాజకీయ ప్రముఖులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో


- తరువాయి 2లో..


## పోషక విలువల ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలి

- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో ప్రతివ్యక్తి ఆరోగ్యకరంగా ఉండే విధంగా శిశు సంక్షేమ శాఖ ద్వారా తయారు చేసిన ఆహార పదార్థాలపై అందకి అవగాహన కల్పించాలని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ విజ్ఞప్తి చేశారు. అలాగే వందన్ వికాస కేంద్రాలు ద్వారా ప్రాసెస్ చేసిన జీడిపప్పు విక్రయించే విధంగా,జిసిసిద్వారా అటవీ ఉత్పత్తులు ప్రజలకు విక్రయించే విధంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరంలో మసీద్ సమీపంలోని


- తరువాయి 2లో..


## కూటమి పాలనలో దేవాలయాల అభివృద్ధి

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వాడపల్లి వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఆలయఅర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేశారు.అనంతరం కుటుంబంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్


- తరువాయి 2లో..

# ఫలితం దక్కాలంటే...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

అన్నవరం వీరవెంకట సత్యనారాయణస్వామి ఆలయం రత్నగిరి కొండపై ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక దేవాలయం... పిలిస్తే పలికే ద్కెవంగా భక్తుల ప్రగాఢమైన విశ్వాసాన్ని పొందుతున్న శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఇంటిదొంగల బెడద రోజురోజుకూ పెరిగిపోతోంది. దేవాలయాలను, వాటి పరిధిలోని ఆస్తులను, వైదిక ఆగమ ధర్మాలను, శ్రీ మంత్రి పాద్విభూతి వైకుంఠ మహా నారాయణ యంత్రం ధర్మాలను కాపాడాల్సిన కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు ఒక్కటిగా అర్చకులు, వ్రతపురోహితులతో జతకట్టి భక్తుల మీద...వారి విశ్వాసాల మీద పెద్దయెత్తున దందా చేస్తూ... సత్యదేవుని సొమ్ములను కైంకర్యం చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా మహా పుణ్యమాసం కార్తీకమాసంలో అర్చకులు, వ్రత పురోహితులు అన్నవరం స్వామి దేవాలయంలో చేస్తున్న దందా అంతో ఇంతో కాదట... రూ.కోట్లలో దోపిడీ చేస్తున్నారని చెబుతున్నారు.

అంతటా దళారీ వ్యవస్థతో దోపిడీ సాగుతోంది... ఎక్కడెక్కడినుంచో భక్తులు సత్యదేవుని వ్రతం చేసుకోవడానికి వస్తుంటే, ఆఖరి క్షణంలో మైకులో బహిరంగంగా 300 మంది బ్రాహ్మణులకు అన్నదానం, వస్త్రదానం, భూదానం చేస్తే వ్రత ఫలితం దక్కుతుందని... ఇది మహాపుణ్యమని రూ.501 నుంచి రూ.1116లు పైగా ఎంతైనా దానం చేయవచ్చునని, భార్యాభర్తలు కలిసి ఇవ్వాలని చెబుతూ భక్తుల నుంచి దోచుకోవడం ఇక్కడ బహిరంగ రహస్యం.

సత్య దేవుని అంతరాలయ సన్నిధిలో హుండీలో పడాల్సిన భక్తుల దక్షిణలను అర్చకులు తమ చేతి పళ్ళాలవాటంతో దేవుని సొమ్మును దారి మరలిస్తుండడంపై భక్తులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ కార్యాలయ అధికారులు వాటాల మత్తులో అర్చకులకు వత్తాసు పలుకుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్న చూసిన దాఖలాలు లేవు...అంత దోపిడీనే..ఎంత ఘోరంగా ఉందంటే పళ్ళాలు మొత్తం నోట్ల కట్టలతో నిండిపోతున్నాయి. ఆలయ సన్నిధిలో శఠగోపం పెట్టాలంటే రూ.500 నోటు పళ్ళాల్లో వెయ్యాల్సిందే... గర్భగుడిలో జరిగే అవినీతి అక్రమాలు మరింత పెరుగుతున్నాయని పేద భక్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు లక్షల్లో వాటాలు పుచ్చుకుంటుండటంతో తామేం చేసినా చెల్లుతుందిలే అన్న ధీమాతో అర్చకులు, వ్రత పురోహితులు బహిరంగంగానే సిసి కెమెరాలు, ఆడియో రికార్డర్లు ఉండగానే అవినీతికి పాల్పడుతూ భక్తుల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ నిలువు దోపిడీకి గురిచేస్తూ... దేవుని సొమ్ములు కైంకర్యం చేస్తున్నారు.

**నిత్యకళ్యాణ మండపంలో అరాచకం**
**–మైక్లో డిమాండ్ చేస్తూ అక్రమ వసూళ్లు**

అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో నిత్యకళ్యాణ మండపంలో కళ్యాణం కోసం ఆదివారం వచ్చిన భక్తుల్ని నిలువు దోపిడీతో వ్రత పురోహితులు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. వ్రత పురోహితులు... సిసి కెమెరాలు, ఆడియో రికార్డర్లు ఉండగా నిస్సిగ్గుగా కళ్యాణం చేసుకున్న భక్తులను భయభ్రాంతులకు గురిచేశారు. వ్రత పురోహితులకు రూ.501 నుండి రూ.1116 చదివించాలని భూదానం, వస్త్రదానం, గోదానం చేసినప్పుడే కళ్యాణం లేదా వ్రతం చేసిన ఫలితం వస్తుందని మైకుల్లో చెబుతూ మరీ అరాచకంగా అక్రమ వసూళ్లకు పాల్పడతారు. ఇంత జరుగుతున్నా కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు ఏం చేస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం కళ్యాణ మండపంలో చివరి క్షణంలో ఏం జరిగింది... మైకుల్లో ఎంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారో అన్నీ ఘట్టాల సీసీటీవీ ఫుటేజ్, ఆడియోల రికార్డులు వుంటాయి. భక్తుల సమక్షంలో సిసి టివి, వాయిస్ రికార్డులు తనిఖీలు చేసి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న వ్రత పురోహితులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్ స్వీకరించి సిసి టివి ఫుటేజ్ చూడగలరా ఈవో సుబ్బారావు...అన్నది ఆయన విజ్ఞతకే వదిలేద్దాం...

ద్వితీయ శ్రేణి వ్రత పురోహితుడుపై గతంలో సస్పెన్షన్...

దేవస్థానంలో ద్వితీయ శ్రేణి వత పురోహితుడిగా పనిచేస్తున్న సరోజ శర్మను అప్పుడు తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ ఈవో త్రినాధ రావు ఆదేశాలు జారీ చేశారు. రూ.800 వ్రత మండపంలో అప్పటి ఆదివారం నాడు ఓ భక్తుడు వ్రతం చేయించుకోగా అతని నుంచి డబ్బులు డిమాండ్ చేసినందుకు ఈ సస్పెన్షన్ ఆదేశాలు జారీ కాబడ్డాయి.. మరి ఇప్పటి ఈవో సుబ్బారావు ఎందుకు ఈ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. పూర్తిగా అవినీతికి గేట్లు ఎందుకు ఎత్తేశారు. వీటికి సమాధానం ఈవో చెప్పాల్సిందే అని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**40 శాతం కమీషన్గా...**వ్రత టిక్కెట్ల ఆదాయం నుంచి 40 శాతం కమీషన్గా వ్రత పురోహితులకు ఇవ్వడం చట్ట వ్యతిరేకంగా జరుగుతున్నట్లుగా సమాచారం. ఎక్కడా ఇతర ప్రముఖ దేవాలయాల్లో 30 శాతం మించి ఇవ్వడం లేదు. ఇక్కడే 40 శాతం అనుమతులు ఇచ్చారట. అప్పుడు ఈ ఆదేశాల కోసం ఏం జరిగింది... ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారు అన్నది తెల్చాల్సివుంది.. ఇది చట్టవిరుద్ధంగా చేస్తున్నారని, దీనిపై హైకోర్టుకు మాజీ మెంబర్ వెళ్ళనున్నట్లు సమాచారం.

**దేవుడు అందరికీ సమానమేనా..?**

ఎవరికి ఏ బాధ ఉన్నా ఆ భగవంతుడిపై భారం వేస్తూ ఉంటాం. మంచి పనులు చేయాలన్నారు. కుటుంబంలో ఎలాంటి సమస్యలున్నా మనస్సులో స్మరిస్తూ మన కోరికలను కోరుకుంటాం. ఎంతో నమ్మకంతో మనం దేవాలయాలకు వెళ్తుంటాం.. అలాంటి దేవాలయాలే వారికి ఆదాయ మార్గాలుగా మారాయి. భక్తులు వస్తే చాలు అందిన కాడికి వారి నుంచి వివిధ రూపాల్లో వసూలు చేయాలని చూడడమే తప్ప... సేవ చేసేది తక్కువ అన్న విధంగా ఉంది అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయం పనితీరు అని వాపోతున్నారు. ప్రధానంగా అన్నవరం సత్యదేవుని ఆలయంలో పండుగలు వస్తే ఇదే పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరికాయలు కొనాలన్నా.. దేవుడికి ఏమైనా చెల్లించుకోవాలన్నా కూడా ధరలు భారంగా ఉన్నాయని కన్నీరు మున్నీరు అవుతున్నారు. బాధతో వస్తే తమ మనస్సును నొప్పించి ఇంకా బాధతో పంపిస్తున్నారని వాపోతున్నారు. ఇక్కడి అధికారులు, సిబ్బంది తమ జేబులు నింపుకొనే ఆలోచనలే తప్ప వారి ఉద్యోగం సజావుగా చేయాలన్న ఆలోచన లేదంటూ తెలుపుతున్నారు. ఏచిన్న పండుగ వచ్చినా అక్కడి సిబ్బందికి 3 పువ్వులు, 6 కాయలు అన్న చందంగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కలుగజేసుకొని ఆలయాల్లో దోపిడీ అరికట్టాలని, ధరలు సామాన్యంగా ఉండేలా చూడాలని, వ్రత పురోహితులు, అర్చకుల దోపిడీ లేకుండా ప్రశాంతంగా ఆలయంలో దర్శనాలు జరిగేలా చూడాలని పేద భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చింతూరు మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భవించి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కణితి శేఖర్ మాట్లాడుతూ ఆదివాసి ఉపాధ్యాయుల హక్కుల కోసం అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. గత 13 సంవత్సరాల నుండి 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసీ యువతకే చెందాలని, ఉపాధ్యాయ ఉద్యోగాలు పదోన్నతలు 100శాతం స్థానిక ఆదివాసి ఉపాధ్యాయులకు దక్కేల న్యాయపోరాటం చేసి అమలు చేయించిన ఏకైక సంఘం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అని తెలిపారు. డీఎస్సీ 2025లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారు అని అన్నారు. ఆదివాసి నిరుద్యోగులు ఐక్య ఉద్యమాలు చేయాలని వారికి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల సుబ్బయ్య, డివిజన్ కార్యదర్శి సోడి నారాయణ, చింతూరు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, రామకృష్ణ, రవి, కన్నారావు, వెంకన్న బాబు, శేఖర్, చంద్రయ్య, కన్నమ్మ, మీనా, సీత, ప్రియాంక, జోగారావు, అశోకు, శివాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ జాతి ఔన్నత్యాన్ని, ఉనికిని చాటి చెప్పిన వెంకట రెడ్డి

మొదటిపేజీ తరువాయి

శెట్టిబలిజ సంఘ నాయకులు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎం.ఎల్క సివూరు శ్రీనివాసరావు, రెడ్డిసుబ్రహ్మణ్యం, పితాని బాలకృష్ణ, పెచ్చేట్టి చంద్రమౌళి, ఎం.ఎం.సాహెబ్ శెట్టి,సంసాని వెంకటచంద్రశేఖర్ (నాని), చెల్లుబోయిన శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి బాబు, వాసంశెట్టి తాతాజీ,చిట్టూరి పెదబాబు, ఇళ్ళ శేషరావు, కుడుపూడి భారత్, పితాని బాలకృష్ణ, సానబోయిన మల్లిఖార్జునరావు. గుత్తుల చిరంజీవి, మట్టపర్తి రామారావు,దొమ్మేటి ఉమామహేశ్వరరావు. విత్తనాలశేఖర్, వసర్ల వెంకన్న, కుడుపూడి అశోక్, చొల్లంగి సుబ్బిరామ్,దొంగ చిన్న, కేతా భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువల ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

పార్కులో శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాలైన ఆహార పదార్థాలు, వందన్ వికాస కేంద్రాల ద్వారా జీడిపప్పు ప్రాసెసింగ్ చేసిన జీడిపప్పు ప్రజలు విక్రయించే విధంగా,జిసిసి ద్వారా వివిధ రకాలైన అడవి ఉత్పత్తులు ప్రజలు విక్రయించే విధంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రజలుఆరోగ్యకరంగా ఉండే విధంగా 35 రకాల పౌష్టికాహార పదార్థాలు ఐసిడిఎస్ ద్వారా తయారుచేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఐసిడిఎస్ ద్వారా తయారుచేసిన ఆహార పదార్థాలు రుచి చూచి మీ ఇళ్లలో తయారు చేసుకొని ఆరోగ్యకరంగా ఉండే విధంగా ఇటువంటి పదార్థాలు ప్రతి మనిషికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యకరంగా ఉండడమే ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా ప్రాసెసింగ్ చేసి జీడిపప్పును ప్రజలు విక్రయించి ఆరోగ్యకరంగా ఉండే విధంగా ఉపయోగపడుతుందన్నారు. జీడిపప్పు కొనుగోలు చేసి వందన్ వికాస కేంద్రాల అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలన్నారు. ఏజెన్సీలో జిసిసి ద్వారా వివిధ రకాల అటవీ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి జిసిసికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా అటవీ ఉత్పత్తులు మానవ జీవనానికి తోడ్పడుతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, వెలుగు ఏపిడి డేగలయ్య, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో వై. రాజు, సిడిపివోలు కె.ఉమా, క్రాంతి కుమారి, సుచరిత, ఝాన్సీ, సుజాత, రవళి, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వందన వికాస సభ్యులు, జిసిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనలో దేవాలయాల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ముదునూరి వెంకటరాజు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈసందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వాడపల్లి ఆలయానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక మొత్తంలో అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తుండగా ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణతో తన్మయత్వం పొందానని అన్నారు. ఏడు శనివారాలు వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి ఆలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు అన్నదాన సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని కొనియాడారు.

కూటమిపాలనలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు వివిధ దేవాలయాలను సందర్శించే సౌభాగ్యం లభించిందని అన్నారు. ఆలయ అభివృద్ధికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆలయ పాలకవర్గం, పూజారులు అధికారులు స్థానికులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు సంజీవ్, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, తాసిల్దార్ రాజేశ్వరరావు కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ అభివృద్ధి మరియు పారిశుధ్యంపై ఇంటింటి సర్వే




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు ఇంటింటికి సర్వే మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు కరకుదురు గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కరకుదురు ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సర్వేలో తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తున్నారా? లేదా? , ఇంకుడు గుంతలవాడకం, మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థుల వివరాలు వంటి అంశాలతో పాటు, కంటి, దంత సమస్యలతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుధాకర్, యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని, గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా లక్షపత్రి పూజ మరియు సమారాధన





**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం గ్రామంలో వేంచేసివున్న శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ గాయత్రి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సభాపతి బ్రహ్మశ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్ శాస్త్రి నిర్వహణలో ఆదివారం లక్షపత్రి పూజ మరియు కార్తీక సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగినట్లు అధ్యక్షులు వేలివెంటి రాజా తెలియజేసారు. ఈకార్యక్రమంలో భాగం ఉదయం నుండిగ్రామసంకీర్తన,గణపతిపూజ, మహన్యాస పారాయణ, స్వామి వారి ఏకాదశ రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ , కుంకుమార్చన, రుద్రహోమం జ్యోతిర్లింగార్చన మరియు నీరాజన మంత్రపుష్పములు స్వామి వారికి ఘనంగా జరిగినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కుటుంబ సభ్యులు విరివిగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉత్తమ నటిగా నిరూపించుకోవడమే నా లక్ష్యం

**– రుచిత కామేపల్లి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఉత్తమ నటిగా నిరూపించుకోవడమే నా లక్ష్యం అని దాని నిమిత్తం ప్రస్తుతం టీవీలలో యాంకరింగ్, ప్రముఖ నిర్మాణ సంస్థల యాడ్లలో నటిస్తున్నానని రుచిత కామేపల్లి అన్నారు. నవంబర్ 9వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామంలోని ఆమె స్వగృహంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ సినీ రంగంలో తన ప్రతిభను చాటుకుని ఉత్తమ నటిగా ఎదగాలనే దృఢ సంకల్పంతో హైదరాబాద్ గీతం యూనివర్సిటీలో బీటెక్ కోర్స్ చదువుతున్నప్పటి నుండి నటనపై ఆసక్తితో ఫిలింనగర్ లో ఆడిషన్ కు వెళ్లానని తద్వారా హతవిధీ అనే సినిమాలో రిపోర్టర్ క్యారెక్టర్ కు సెలక్ట్ అయి దానికి న్యాయం చేశానని ఆ సినిమా అతి త్వరలో రిలీజ్ అవుతుందని అని అన్నారు. తదుపరి టీవీ షోలలో అవకాశాలు రావడంతో పలు టీవీ ప్రోగ్రాంలో నటించానని తదుపరి (యువ కెరటాలు) వైకే ఎంటర్టైన్మెంట్ ఛానల్‌లో యాంకరింగ్ చేస్తున్నానని తన తదుపరి లక్ష్యం సినిమాలలో నటించి చక్కటి నటిగా గుర్తింపు పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడమేనని ఆమె అన్నారు. రుచిత కామేపల్లి కుటుంబ నేపథ్యం తల్లి ప్రభుత్వ టీచర్ గా పెరవలి మండలంలో పనిచేస్తూ ఉండగా తండ్రి సాధారణ ఉద్యోగిగా పని చేస్తున్నారు. చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయని ఇటీవల ప్రముఖ ఎయిర్లైన్స్ సంస్థలు ఎయిర్ హోస్టెస్ యాడ్ ను రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరించారని అది రిలీజ్ కావలసి ఉందని ఇంతేగాక పలు యాడ్లు టీవీ షో లలో పనిచేస్తున్నానని ఆమె అన్నారు. ప్రస్తుతం బీటెక్ కంప్లీట్ చేశానని ఇకముందు పలు యాక్టింగ్ కోర్సులు కూడా చేసి సినీ రంగంలో స్థిరపడాలని కోరికతో పనిచేస్తున్నానని ఆమె అన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**– అమ్మవారి విశిష్టతను భక్తులకు వివరించిన అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం భక్తులు శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా రాజమండ్రి నుంచి రెండు బస్సులలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. శ్రీ మరిడమ్మ అమ్మవారి యొక్క విశిష్టతను దేవస్థానం ప్రాముఖ్యతను అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురం వాస్తవ్యులు ఒగ్గు శివప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలు అమ్మవార్కి సారె అందజేశారు. అనంతరం అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండి తులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకర శాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 18ఏళ్ళ లోపు విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ క్యాంప్‌లు ఈ నెల 11 నుండి 14వ తేది వరకు కాకినాడ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఎపిసి పి.వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేది నుంచి దివ్యాంగ విద్యార్థులకు వైద్య శిబిరాలు అర్హులైనవారిని గుర్తించేందుకు ఈ నెల 11 నుండి 14 వరకు నియోజకవర్గ స్థాయి లో వైద్య శిబిరాలను సమగ్ర శిక్షా కాకినాడ జిల్లా సహిత విద్యాలయ సమన్వయకర్త పి.గిరిప్రసాద్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 11వ తేదిన కాకినాడ, 12వ తేదిన పిఠాపురం, 13వ తేదిన తుని, 14వ తేదిన ప్రత్తిపాడు నియోజకవర్గాలలో ఎంపికలు ఉంటాయన్నారు. కావున తల్లితండ్రుల తమ పిల్లల అర్హత నిర్ధారణ కోసం తగిన ధృవపత్రాలతో (ఆధార్ కార్డ్, యుడిఐడి కార్డ్, సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డ్ / ఆధాయ ధృవపత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో లు 2తో హాజరు కావాలని, ఆయన తెలిపారు.

## నేడు ఆర్డీఓ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. నిర్వహణ

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కార్యాలయ ఏఓ కె.వి.మాధవరావు తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆర్టీసీ కార్గో ఆదాయానికి తూట్లు

**– జిల్లా అధికారి నిర్లక్ష్యం**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టింది.దీంతో ఆర్టీసీ వ్యవస్థ ఈ పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తుంది. ఆర్టీసీకి మరో ఆదాయ వనరులు కార్గో. అటువంటి వ్యవస్థను ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగించాలి. అటువంటి వ్యవస్థను కాకినాడ జిల్లా ఉన్నతాధికారి అసమర్ధత కారణంగా కార్గో ఆదాయానికి గండి పడుతుంది. కాకినాడ జిల్లా పరిధిలో కాకినాడ, తుని, అన్నవరం, సామర్లకోట పట్టణాల్లో ఉన్న కార్గో సెంటర్లను సింగ్ సొల్యూషన్ అనే సంస్థ ద్వారా ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఆదాయ వనరులను సమకూర్చు కుంటుంది. అలాగే పెద్దాపురం,జగ్గంపేట,ఏలేశ్వరం, పిఠాపురం పట్టణాల్లో ఆర్టీసీ సంస్థ ఏటీబి ఏజెంట్లు నియమించుకొని కార్గో వ్యాపారం నిర్వహిస్తుంది. వీళ్లకు చేసిన వ్యాపారానికి కమిషన్ ఇస్తూ వ్యాపారం అభివృద్ధి చేయాలని ఆదేశిస్తూ, ఆర్టిసి నిబంధనలకు లోబడి పని చేయాలని అగ్రిమెంట్ రాయించుకొని ఆయా సెంటర్లను అప్పగిస్తారు. వ్యాపారం అభివృద్ధి చెందిన తర్వాత ఏటీబి ఏజెంట్లు నిర్వహిస్తున్న సెంటర్లను ఆర్టీసీ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకుని వారి ఆధీనంలో కార్గో వ్యాపారం చేస్తారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా కాకినాడ జిల్లా ఉన్న అధికారి జగ్గంపేట ఏలేశ్వరం కార్గో కౌంటర్లకు టెండర్లు పిలిచారు. వీటితో సమానంగా ఉన్న పెద్దాపురం, పిఠాపురం కార్గో సెంటర్లకు అధిక ఆదాయం వస్తుంటాయి. వాటిని వదిలేసి కేవలం జగ్గంపేట,ఏలేశ్వరం సెంటర్లకు టెండర్లు పిలవడంపై ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఏమిటో తెలియలేదు. ఈ టెండర్ లో భాగంగా జగ్గంపేట కార్గో సెంటర్ పోస్టల్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పి వంశీ అనే వ్యక్తికి వచ్చింది. వంశీ అనే వ్యక్తికి జిల్లా అధికారి మద్దతు ఇస్తూ గతంలో కార్గో వ్యాపారం చేసిన వ్యక్తిని బయటకు పంపించారు.

ఆ వ్యక్తి 2020లో బయటి వ్యాపారం చేయడానికి ఏటీబి కార్గో లాగిన్ తీసుకున్నారు. 2025 అక్టోబర్ 25 తో అగ్రిమెంటు పూర్తి అవడంతో దీనిని రెన్యువల్ చేసే బాధ్యత ఆ అధికారికి ఉంది. దాన్ని రెన్యువల్ చేయాలని ఆర్టీసీ కింద స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారులు చెప్పిన లెక్క చేయడం లేదు. కనీసం సమాధానం కూడా ఆ అధికారి చెప్పడం లేదు. జగ్గంపేట కార్గో ఆదాయం నెలకు సుమారు నాలుగు లక్షల వరకు వచ్చేది. ప్రస్తుతం చేస్తున్న వంశీ అనే వ్యక్తి తాను తీసుకున్న అక్టోబర్ నెలలో కేవలం 64వేలు వ్యాపారం చేసినట్లు ఆర్టీసీ లెక్కలో చూపుతున్నారు. ఎప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పెద్దాపురం, పిఠాపురం పట్టణాల్లో ఉన్న కార్గో సెంటర్లను కూడా టెండర్ కి పిలవాలా లేదా కొత్తగా వేసిన ఈ టెండర్లను రద్దు చేయాలా అనే అంశంపై పూర్తి దృష్టి పెట్టి కార్గో వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భారీ జన సందోహంతో కానూరు కార్తీక వన సమారాధన

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీఐఐడిసీ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** భారీ జన సందోహంతో కానూరు గ్రామంలో కార్తీక వన సమరాధన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. నవంబర్ 9వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వల్లభ స్వామి వారి ఆలయ పరిసరాలలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో కానూరు గ్రామస్తులే కాకుండా పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. గతంలో పెరవలి మండలంలో కులాలవారీగా, మతాలవారీగా, వర్గాల వారీగా, ఇంటిపేరు వారీగా కార్తీకమాన సమారాధనలు జరిగేవి. గ్రామంలో కొందరు ఒక కమిటీగా ఏర్పడి ఒక నూతన వరవడి తీసుకురావాలని ఉద్దేశంతో కానూరు గ్రామానికి చెందిన సకల జనుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేశారు.

# ముక్కామలలో ఉమా సోమేశ్వర స్వామి వారికి లక్ష పత్రి పూజ



పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామంలో నవంబర్ 9 వ తేదీ ఆదివారం బ్రాహ్మణ గాయత్రీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష పత్రి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజాము నుండి పవిత్ర మారేడు దళాలతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పేరెన్నిక గన్న పండితులతో అర్చన నిర్వహించారు. ప్రతి ఏటా ముక్కామల గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎప్పటిలాగానే రాష్ట్రం నలుమూలలో స్థిరపడిన ముక్కామల గ్రామానికి చెందిన బ్రాహ్మణ కుటుంబసభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులందరూ వేకు జామున ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కామల గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య గౌరవ అధ్యక్షులు వైద్య విద్వాన్ పీసపాటి రుక్మిణి నాదశాస్త్రి ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజల అనంతరం పండిత సత్కారం నిర్వహించారు. శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు ఫణి గారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం అందించారు. ముక్కామల గ్రామంలో అనాదిగా వస్తున్న ఈ ఆచారాన్ని లక్ష పత్రి పూజలను కొనసాగించిన గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కవికొండల పరబ్రహ్మ మూర్తి, తుట్టగుంట అచ్యుత రామయ్య, పీసపాటి సుబ్రహ్మణ్యం, బాదంపూడి వెంకటసుబ్బారావు, తుట్టగుంట లక్ష్మీనారాయణ, బులుసు కామేశ్వరరావు, కొంపెల్ల లలిత కుమార్, వెంకప్ప సోమయాజులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సకల జన కార్తీక వన సమారాధన



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పెరవలి మండలం విశ్వ హిందూ పరిషత్తు వారి ఆధ్వర్యంలో సకలజనుల అన్న సమారాధన కార్యక్రమం నవంబర్ 9వ తేదీ ఆదివారం తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ సత్సంగ ప్రముక్ తుట్టగుంట అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ఉమా సోమేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ పత్ర అర్చన ఘనంగా జరిపించారు తదుపరి భారీ సకల జనుల అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రఖండ అధ్యక్షులు గంటా సూరిబాబు, బజరంగ్దళ్ ప్రముఖ అప్పన బాలాజీ, ముక్కామల కార్యదర్శి చింతపల్లి నాగేశ్వరరావు, మరియు విహెచ్పి కార్యకర్తలు, సేవకులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ సమారాధన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ వారు నిర్వహించు వన సమారాధన కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ విప్పర్తి కొండలరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వన సమారాధన కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాము ఉద్యోగాల రీత్యా పనులు రీత్యా ఎవరికి వారు ఒత్తిడిలో ఉంటారు ఈ వన సమారాధన సందర్భంగా అందరూ ఒక వేదిక కావడం ఎంతో గొప్ప ఆనందం ఆయన అన్నారు పాల్గొన్న బాస్కెట్బాల్ వారికి సెటిల్ వారికి కబడి టీంకు వాకర్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు లింగం శివప్రసాద్ సింగంపల్లి శ్రీనివాస్ పి ప్రసాద్ గుండు శంకర్రావు గంటా సతీష్ గోపి వెంకటేశ్వరరావు సత్యానందం మని రాజు రాజా నజీర్ స్టూడియో ప్రసాద్ బుల్లి రాజు తదితర వాకర్ సభ్యులు బాస్కెట్బాల్ సభ్యులు కబడ్డీ సభ్యులు సెటిల్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులు పేకాట పై దాడి ఐదుగురు అరెస్ట్

**– 5390 రూపాయలు నగదు స్వాధీనం**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** తాళ్లూరు పామాయిల్ తోటలో ఆదివారం పేకాట నిర్వహిస్తున్న వారిపై గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు సిబ్బంది దాడి చేసి ఐదుగురు అరెస్టు చేసి 5390 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో సీఐ వైఆర్కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని పేకాట, ఉండాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు.

ఎవరికైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణపై తెలిసిన యెడల 9440796529, లేదా 9440796 508 ,112,100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టు తరలిస్తున్నట్లు తెలిపారు.

# జాతి ఐక్యత కోసమే వన సమారాధనలు



**శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం ..**

**పార్టీలకు అతీతంగా ఆత్మీయ కలయిక**

**పేదరికం చదువుకు అడ్డు కాకూడదు**

**నిరు పేద విద్యార్థులను నే చదివిస్తా**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

జాతి సమైక్యతకు,ఆర్థిక,సామాజిక, రాజకీయ ఎదుగుదల ప్రోత్సాహానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ మెక్లారిన్ హై స్కూల్లో శెట్టిబలిజ సంఘ జిల్లా అధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన శెట్టిబలిజల కార్తీక వన సమారాధన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర కులాలను గౌరవిస్తూనే శెట్టి బలిజిల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.జాతి సంఘీయుల్లోఐక్యత నింపేందుకు, కష్టసుఖాలు పాలుపంచుకునేందుకు ఏడాదికిఒకసారివన సమారాధనలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. వర్గ విభేదాలకు, రాజకీయాలకు తావులేకుండా సమిష్టిగాఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

శెట్టిబలిజల్లో పేదరికం కారణంగా చదువుకోలేని పిల్లలను తాను చదివిస్తానని హామీ ఇచ్చారు. శెట్టిబలిజల అభివృద్ధికి,అన్ని విధాలుగా ఉపయోగపడేందుకు శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (SAF)ను స్థాపించామని అన్నారు. శెట్టిబలిజల కోటాలోనే తాను మంత్రి పదవి పొందానని, రాష్ట్ర ప్రజలతో పాటు జాతిసంఘీయులకు నిత్యం అందుబాటులో ఉండిసేవలు అందిస్తానన్నారు. ఇటీవల రాజమండ్రిలో శెట్టిబలిజల పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ పదో తరగతిలో ఉత్తీర్ణులైన 350 పిల్లలకు 13 లక్షల స్కాలర్షిప్లు అందజేశామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని ఇందుకు తానే ఉదాహరణ అన్నారు. బీసీలను ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 16న అమలాపురంలో జరిగేఉభయ తెలుగురాష్ట్రాలవన సమారాధనకు తరలిరావాలని పిలుపునిచ్చారు .పొలిట్బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామన్నారు. శెట్టిబలిజల సంక్షేమంకోసం,విద్యాభివృద్ధికోసం దొమ్మేటి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి చిట్టిబాబు మాట్లాడుతూ శెట్టిబలిజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర కార్పొరేషన్ పనిచేస్తుందన్నారు.వనసమారాధనలు జాతి ఐక్యతకు చిహ్నంగా భావించాలన్నారు.తొలుత జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సుభాష్ను సంఘీయులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం జిల్లా అధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్,మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణమూర్తి, నురుకుర్తి వెంకటేశ్వర్లు, డాక్టర్చప్పిడి వెంకటేశ్వరరావు, కడలి ఈశ్వరి, పెంకె శ్రీనివాస్ బాబా, మేడిశెట్టి శేషారావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, పాలిక శ్రీను, వాసంశెట్టి భీమరాజు, కుడిపూడి సారథి,రాయుడు దుర్గ, జుత్తుక సూర్య కుమారి, పలివెల గాయత్రి, పెంకె వెంకటలక్ష్మి పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాపు సంఘం వన సమారాధన



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల చిన్నబాబు ఆధ్వర్యంలో కాపు వన భోజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట పరిసర ప్రాంతాల నుంచి 5,000 మంది కాపు కుటుంబాల నుంచి హాజరై ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ మంత్రులు చిక్కాల రామ చంద్రరావు, తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు, తోట త్రిమూర్తులు, వరుపుల సుబ్బారావు, వంగా గీత, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, పెండెం దొరబాబు , కాకినాడ మాజీ మేయర్ నాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, అరుణాచల మాధవి, కాపు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల కాపు నాయకులు, హాజరై ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం చిన్నారుల కూచిపూడి నాట్యాలతో ఆహుతులను అలరించారు. అనంతరం అరుణాచల మాధవి తన ప్రవచనాలతో పరమశింపజేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ క్విజ్ పోటీల ద్వారా సేకరించిన లక్ష 14 వేల రూపాయలు కాపు సంక్షేమానికి ఉపయోగించాలని సంఘ అధ్యక్షులు మీసాల చిన్నబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాపు సామాజిక భవనానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 10 లక్షలు గ్రాంటు అందిస్తానని ప్రకటించారు.

అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతటి చక్కని కార్యక్రమాన్ని రూపొందించిన జగ్గంపేట కాపు సంక్షేమ సంఘాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాపు సామాజిక భవనానికి అన్ని రకాల ఫంక్షన్ లు నిర్వహించాలంటే భోజనశాల, వంటగది, వాచ్ మ్యాన్ రూము అవసరమని వీటిని తన సొంత నిధులతో తన తండ్రి జ్యోతుల నాగేశ్వరరావు పేరుతో తొందర్లోనే నిర్మాణం చేపడతానని అన్నారు. అదేవిధంగా 10 అతిధి రూములు, నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తే వారి పేర్లు మీద నిర్మించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల మణి, తోట సునీత, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జీను పెద్ద రాంబాబు, బందారు రాజా, మారిశెట్టి భద్రం, దవులూరి ఈశ్వరరావు, మారిశెట్టి రాధా, తోలేటి సూర్యనారాయణ, తులా నరసింహారావు, కురుమళ్ళ నాగేశ్వరరావు, రాయి సాయి, అంగజాల బ్రహ్మాజీరావు, మసకపల్లి భైరవ స్వామి పుర్రె సూరన్న, తోట బుచ్చిరాజు , సూరపరెడ్డి నరేష్, గేద్దమూరి బాబ్జి, మారిశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో... జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలమూలల నుండి 300 మంది బాల బాలికల పాల్గొన్నారు. ఈ పోటీలను కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి నాగేంద్ర కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే. పద్మనాభం, ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. సురేష్ కుమార్, జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ వియ్యపు రమన్నరాజు పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతలుగా యు. లోవరాజు, జి. శివప్రసాద్, పి.అచ్చిరాజు, బి. సతీష్, వ్యవహరించారు. నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్గా పిఠాపురం, రెండవ స్థానంలో భావారం, మూడో స్థానంలో కత్తిపూడి నిలిచిందని నిర్వహణ కార్యదర్శి కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు.

# బ్రహ్మనాయుడు వెలమ యువత అధ్యక్షుడు ఆదపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బి.జి. నాయుడుకి సన్మానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బ్రహ్మనాయుడు వెలమ యువత స్థాపించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల చివరిలో తాండ్ర పాపా రాయుడు విగ్రహము దగ్గర వార్షికోత్సవం చేయాలని నిర్ణయించారు. 1150 వ శతాబ్దంలో పల్నాటి బ్రహ్మనాయుడు వర్ణ వ్యవస్థ ని రూపు మాపి చాప కూడు సిద్ధాంతంని పలనాడు సీమలో స్థాపించి బడుగు బలహీన వర్గాలకు దళితులకు ఆలయ ప్రవేశం కనిపించారని బ్రహ్మనాయుడు పేరుతో సామర్లకోటలో బ్రహ్మనాయుడు వెలమ యువత సంక్షేమ సంఘం స్థాపించడం చాలా ఆనందంగా ఉందని అలాగే పల్నాడులో వీరులకు బ్రహ్మనాయుడుకు ఆయుధాలకి నాగులయేటిలో తర్పనాలు చేసి ఉత్సవాలు చేస్తారని ఆదపురెడ్డి శ్రీనివాసరావు గారు అన్నారు.వెలమపేటలో ఉన్న వెలమ కులస్థులు మరియు సామర్లకోట పట్టన ప్రజలు హాజరు కావలసినదిగా బ్రహ్మనాయుడు వెలమ యువత సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదపురెడ్డి శ్రీనివాసరావు (బ్రహ్మనాయుడు) తెలిపినారు. ఈ నెల చివరిలో జరిగే కార్యక్రమం నిమిత్తం వెలమ విజయం పత్రిక చైర్మన్ బి.జి. నాయుడు గారిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెందుర్తి ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ యెడ్ల సత్యనారాయణ గారితో బి.జి. నాయుడు గారికి మెమెంటో ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వెలమ ఫౌండేషన్ చైర్మన్ మిడతాని మూర్తి మరియు ముఖ్య అతిధులు పాల్గొన్నారు.

## గండేపల్లిలో వెలమ కార్తీక వనభోజనాలు

– ముఖ్య అతిథిగా పాల్గొన్న
జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లిలో ఆదివారం వెలమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ వనభోజన కార్యక్రమంలో జగ్గంపేట జన సేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా వెలమ సంఘము పెద్దలు తుమ్మలపల్లి రమేష్ని శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి రామకృష్ణ, గోన శివ, నాలం వెంకన్న, సత్తిబాబు, ఉమేష్, దాసరి మణికంఠ, మెడిబోయిన శ్రీను, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, వెంకన్న, యడ్ల తాతారావు, టీడీపీ నాయకులు రామ కృష్ణ, జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు నాయకులు, వెలమ ప్రముఖులు, వెలమ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్
– పిఠాపురం డ్రైవర్స్ కాలనీలో కార్డెన్ & సెర్చ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశానుసారం, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వులు మేరకు సర్కిల్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ కెమెరాతో పిఠాపురం పట్టణం డ్రైవర్స్ కాలనీ నందు లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తెలిపారు. పూర్తిగా కాలనీలోని ఇల్లు సోదా చేసి అనుమానితులను, ద్విచక్ర మరియు వాహనాలను తనిఖీ చేసి సరైన డాక్యుమెంట్ లేని 45 ద్విచక్ర వాహనాలను ఒక వాన్ను సీజ్ చేయడమైనదన్నారు.

అనంతరం అక్కడ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఊర్లో ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అనుమానితులు వచ్చినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేస్తున్నామని, ఎవరికైనా వారి ఇల్లు అద్దెకిచ్చే ముందు సదరు వ్యక్తులు యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని వారి ఆధార్ కార్డు వివరాలు నిర్ధారించిన తర్వాతే ఇల్లు అద్దెకు ఇవ్వాలన్నారు. ఎవరైనా ఏ పరిస్థితుల్లోనైనా వారి ఇల్లు వదిలి దూరంగా వెళ్లే సందర్భాల్లో వారి ఇంట్లో బంగారం గాని నగదు గాని వారు జాగ్రత్తగా బ్యాంకు లాకర్లో ఉంచుకోవాలని, అదేవిధంగా వారి వాహనాలకు, వారి ఇండ్లకు మంచి లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలు బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో పిఠాపురం పట్టణ ఎస్ఐ వి మణికుమార్, పిఠాపురం రూరల్ ఎస్సై ఎస్.కె జాన్ బాషా, కొత్తపల్లి ఎస్సై జి.వెంకటేష్, గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన సిబ్బందితో శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీలలో జగ్గంపేట శివారు ప్రాంతాలలో బహిరంగ ప్రదేశా లలో మద్యం సేవిస్తున్న పలువురు అదుపులోకి తీసుకున్నామని ఆయన చెప్పారు, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తా మన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, జూధాలు చీట్లపేకలు వంటివి నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదుపులోనికి తీసుకున్న వారిని సోమవారం ఉదయం కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచుతున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.

# అన్నదానం మహా పుణ్యప్రదం



కాకినాడ, మేజర్ న్యూస్ : భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస సందర్భంగా స్థానిక స్థానిక కాలనీలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సహిత కల్యాణం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాడు సంఘ అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఐ.వి.రావు సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు తెలిపారు. కార్తీక మాస సందర్భంగా ఈ నెలలో నాలుగు ప్రముఖ ఆలయాలలో వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు ఆధ్వర్యంలో నిర్వహణకు ఏర్పాటు చేశామని, రెండవదని చెప్పారు. అన్నదాన కార్యక్రమం గొప్ప గొప్ప యజ్ఞాలు హెూమాలతో లభించే పుణ్యం మనందరికీ వస్తుందని చెప్పారు. ఇంట్లో భోజనం ఉన్నప్పటికీ ఇటువంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని వాటిని స్వీకరించడం ద్వారా భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది అన్నారు. ప్రముఖ ఆలయాలలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం వెనుక ఉన్న విశిష్టతను ముంజులూరి విశ్వేశ్వరరావు వివరించారు. కార్తీక మాసం వంటి విశిష్టమైన నెలలో ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వీకరించడం ద్వారా గంగాది సకల నదులలో స్నానం చేసిన ఫలితంతోపాటు శివ కేశవుల ఆలయాల దర్శన పుణ్యం కూడా తప్పక లభిస్తుందని పురాణాలలో ఉన్న విషయాలు పండితుల ద్వారా మనకు అనేకసార్లు వివరించిన అంశాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యావన్మంది భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా ముంజులూరి విశ్వేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ఆలయ ప్రాంగణాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కార్తీక సమారాధన మరియు కార్తీక హెూమాలు నిర్వహించిన ఫలాన్ని పొందగలమని చెప్పారు. ఇంతటి విశిష్టత కలిగిన ఈ మాసంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఐ.వి.రావు సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ పాల్గొని దైవదర్శనంతో పాటు అన్నప్రసాదాన్ని కూడా స్వీకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలిక వెంకట శాస్త్రి, రంగాబట్ల శ్రీనివాసరావు, వడ్డిపర్తి మురలీరావు తదితరులు పాల్గొన్నారు.

## హృదయ రోగి కుటుంబానికి మంత్రి సుభాష్ రూ.20 వేలు సాయం

**– పిల్లలను నే చదివిస్తా : మంత్రి సుభాష్ హామీ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** హృదయ సంభందిత వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్. వివరాల్లోకి వెళితే కాకినాడ వెంకటేశ్వర నగర్‌కు చెందిన నార్గాన కృష్ణారావు గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యులు శస్త్ర చికిత్స చేసినా వ్యాధి నయం కాలేదు. కుటుంబ యజమాని మంచాన పడటంతో భార్య, ఇద్దరు పిల్లలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు.

కుమార్తె సంజన ఇంటర్ వరకు చదువుకున్నారు. తండ్రి మంచాన పడడం, తల్లి కూడా అనారోగ్యంతో ఉండడంతో చదువు మానేసి కుటుంబ పోషణ నిమిత్తం సంజన ఒక స్వీట్ షాప్‌లో పనిచేస్తుంది. ఆదివారం కాకినాడ మెక్లారిన్ హై స్కూల్లో జరిగిన శెట్టిబలిజల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి స్థానిక నాయకులు రాయుడు దుర్గ తదితరులు కృష్ణారావు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన మంత్రి సంజన, ఆమె తల్లి పద్మతో మాట్లాడారు. వైద్య ఖర్చులు నిమిత్తం వెంటనే రూ.20 వేలు చెక్కు అందించారు. సంజన చదువుకు ఆర్థిక సహాయం అందిస్తానని, బాగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని దీవించారు. మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి సహాయం చేయడం పట్ల మంత్రి సుభాష్‌ను పలువురు ప్రశంసించారు.

# అవయవ దానమే - జీవదానం

**– ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జీవనదాన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో "అవయవ దానం అవగాహన కార్యక్రమం" ఆదివారం కాకినాడలో విజయవంతంగా నిర్వహించబడింది. ఉదయం అపోలో హాస్పిటల్, కాకినాడ వద్ద వందలాది మంది వైద్యులు, నర్సులు, విద్యార్థులు, సామాజిక సేవకులు, మరియు ప్రజలు పాల్గొని వాక్‌థాన్ నిర్వహించారు. ఈ వాక్‌థాన్ ఫాబిన్ కన్వెన్షన్ హాల్ వరకు సాగి, ప్రజల్లో అవయవ దానం ప్రాముఖ్యతపై విశేష అవగాహన కలిగించింది. తదుపరి జరిగిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (ఎంపీ, కాకినాడ) పాల్గొన్నారు. అవయవదానం ద్వారా మరొకరి జీవితాన్ని కాపాడటం అత్యున్నతమైన సేవ అని అన్నారు. గౌరవ అతిథులుగా కె.పద్మశ్రీ (ఎంఎల్‌సి) పాల్గొని అవయవదానం యొక్క సామాజిక ప్రాధాన్యతను వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డా. లవణ్య కుమారి (సూపరింటెండెంట్, జిజిహెచ్), డా.ఏ. విష్ణువర్ధన్ (ప్రిన్సిపల్, రంగారాయ మెడికల్ కాలేజ్), డా.కె.బాబ్జీ మాజీ సంచాలకులు మరియు వైద్య విద్యా రంగ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. రామకృష్ణ మరియు డా.సోమయాజులు (ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్), సుభాకర్ (మెడికవర్ హాస్పిటల్స్), మరియు డా.జి.వి.రావు (అపోలో హాస్పిటల్స్) కూడా పాల్గొని అవయవదానంపై విలువైన అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

డా. కె.రాంబాబు, డైరెక్టర్, వీఐఎంఎస్ మరియు సీటీసీ జీవనదాన్ ఏపీ, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, అవయవదాత కుటుంబాలకు సన్మానాలు, మరియు అవగాహన ప్రసంగాలు జరిగాయి. పాల్గొన్నవారందరూ "అవయవ దానం – జీవదానం" అనే నినాదంతో ప్రేరణ పొందారు. జీవనదాన్ ఏపీ తరపున అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు మరియు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే యుటిఎఫ్ లక్ష్యం

**– యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యల పరిష్కారమే యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి అన్నారు. స్థానిక సూర్యారాయ గ్రంథాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ పిఠాపురం మండల నూతన కౌన్సిల్ సమావేశం 2025 పిఠాపురం అధ్యక్షులు పప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ... విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. పిఠాపురం మండల అధ్యక్షులుగా పప్పు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సూరిబాబు, జిల్లా కార్యదర్శి సీతారామ రాజు, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు నగేష్, గణేష్, రమణ, మండల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దంత వైద్య పరీక్షలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రమణ య్యపేటలో కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రపంచ జెరియాట్రిక్ టూత్ డే సందర్భంగా వృద్ధులకు దంత వైద్య పరీక్షలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ జెరియాట్రిక్ టూత్ డే అనేది ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని, వృద్ధులలో దంత సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, వయసుతో పాటు దంత ఆరోగ్యం కూడా కీలకమని, వృద్ధులలో నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, వయసుతో పాటు నోటి ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుందని, కాబట్టి ఈ రోజున దాని ప్రాముఖ్యతను గుర్తు చేయబ డుతుందని, ఈ రోజు దీర్ఘకాలిక సంరక్షణలో నివసించే వృద్ధులకు నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం మరియు వృద్ధుల జీవన నాణ్యతను పెంపొందించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. సీనియర్లలో నోటి ఆరోగ్యం, మొత్తం శరీర ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, సరైన నోటి సంరక్షణ లేకపోవడం వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని కొందరు నిపుణులు హెచ్చరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, మహిళలు పాల్గొన్నారు.

### వరికోత మిషన్ తరలిస్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి

**– మృతులు వెస్ట్ గోదావరికి చెందినవారు**



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** రామయ్యమ్మ పాలెం గ్రామం నుండి సింగరంపాలెం గ్రామానికి ఆదివారం ఉదయం వరి కోత మిషన్ ను ఐషర్ వ్యాన్ మీద తీసుకువెళు తుండగా విద్యుత్ షాక్ గురై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపిన వివరాలు ప్రకారం ఐషర్ వ్యాన్ పై వరి కోత మిషన్ తరలిస్తుండగా దారి మధ్యలో 11కెవి విద్యుత్ వైర్లు తగిలి డ్రైవర్ కు విద్యుత్ షాక్ కొట్టగా వెంటనే వ్యాన్ దిగి వ్యాన్ పట్టుకోగా కరెంటు పాసై మృతి చెందాడు. ముందు బండి మీద వెళుతున్న మిషన్ ఓనర్ వెనక్కి వచ్చి ఏమయిందోనని ఆందోళనతో వ్యాన్ ను ముట్టుకోగా కరెంటు పాసై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఇద్దరిదీ పశ్చిమగోదావరి జిల్లా తణుకు గ్రామం. వరి కోత పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. డ్రైవర్ లెఫ్ట్ సైడ్ కు రావడంతో మిషన్ పైన గొట్టం విద్యుత్ వైర్లకు తగిలి కరెంటు పాస్ అయినట్లు తెలిపారు. మృతదేహాలను అంబులెన్స్ లో మార్చురీకి తరలిస్తున్నట్లు సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. మృతి చెందినవారి వివరాలు ఓనర్ కారిపెట్టి సింహాద్రి అప్పన్న(57), డ్రైవర్ గడ్డం సందీప్(18)గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్ల ప్రత్యేక సేవా శిబిరం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం యూనిట్ -2 పనసపాడు, సామర్లకోట మండలంలో ది. 08.11.2025 నుండి 14.11.2025 వరకు ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా పనసపాడు గ్రామ పరిసరప్రాంత ప్రజలకు మెడికవర్ హస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కన్సల్టేషన్, బిపి, షుగరు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేసినట్లు డా॥ బి.యి.వి.యల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 50 మంది వాలంటీర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రత్యేక సేవా శిబిరంలో రెండవ రోజులో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మెడికవర్ హస్పిటల్స్ వారి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో దాదాపు 150 మంది వరకు వైద్యసదుపాయాన్ని వినియోగించుకున్నారు అని తెలిపారు. పనసపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్, ఎన్.ముసలయ్య పిడిఓ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రెండవరోజులో భాగంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అంతేకాకుండా మధ్యాహ్నం గ్రామంలో ఇంటిటికీ వెళ్ళి సోలార్ సదుపాయం, ఇంటిపన్ను, గవర్నమెంట్ పథకాలు, జీవిత భీమా, చదువు మానేసిన పిల్లల జాబితా తదితర వివరాలను తెలుసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -2 కార్యనిర్వహణాధికారి పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, మెడికవర్ వైద్యులు డా॥ కె.పవన్ ప్రసాద్, మేనేజర్ కె.అభిలాష్, 50 మంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మాతాశిశు మరణాలపై నిర్లక్ష్యం వీడాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో మాతా శిశు మరణాలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు ఆదివారం డిమాండ్ చేసారు. కొంతమంది వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఆదివాసీ బిడ్డలు చనిపోతుంటే సంబంధిత అధికారులు చేతులు ముడుచుకొని కూర్చోవడం తగదన్నారు. దీనిపై స్పందన లేని ఐటీడీఏ కార్యాలయాన్ని ఈనెల 10వ తేదీన ముట్టడించబోతున్నామని, నియోజకవర్గం కేంద్రమైన రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చే గర్భిణీలు డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మృతి చెంది నిర్జీవులుగా ఇంటికి చేరుతున్నారన్నారు. ఇలా నెలకొక మాత శిశు మరణం సంభవిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన వైద్యాన్ని అందించడంలో విఫలమైందని, స్థానిక ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పటికీ రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ఆపలేకపోతున్నారని, వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఆదివాసుల ప్రాణాలు అంటే ఆసుపత్రి సిబ్బంది అధికారులు, ప్రజా ప్రతినిధులకు లెక్క లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆపేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. వైద్యులు సకాలంలో అందుబాటులో లేకపోవడం సిబ్బంది నిర్లక్ష్యం, ఉద్యోగం చేస్తున్న డాక్టర్లు చుట్టం చూపుగా వచ్చి హస్పటల్ సందర్శించి పోవడం, 24 అవర్స్ డ్యూటీ సరిగా లేకపోవడం దీని మూలాన ఎమర్జెన్సీ కేసులు వచ్చినప్పుడు డ్యూటీలో ఉన్న నర్సులు డాక్టర్స్ లేరని చేతులెత్తేయడం అలవాటుగా మారిందన్నారు. గత నెల నరసాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మను 10 రోజులపాటు ఆసుపత్రిలో ఉంచి ప్రసవం సమయంలో డాక్టర్లు లేకపోవడంతో సకాలంలో వైద్యం అందలేదని, సమయానికి అందుబాటులో ఉన్న సిబ్బంది వారి ఇష్టానుసారంగా ప్రవర్తించడం జరిగిందని, పరిస్థితి విషమించిన సమయంలో డాక్టర్లు వచ్చి హడావుడి చేసినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. వైద్య సిబ్బంది, డాక్టర్ల వలనే బాపనమ్మ, ఆమెకి పుట్టిన శిశువు మరణించడం జరిగిందని, గత నెల 19వ తేదీన రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న సిబ్బంది మొత్తం మీద క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాపనమ్మ మృతిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం వలన, సోమవారం నాడు జరిగే ఐటిడిఏ స్పందన కార్యక్రమాన్ని ముట్టడించబోతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కుట్రతో శాంతియుత, న్యాయబద్ధమైన ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, కారు అరుణ్ కుమారి, కంగారు అబ్బాయి దొర, చోడి ఏడుకొండలు రావు దొర, కలుముల ప్రసాద్ దొర, జిల్లా, డివిజన్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఒలీవల స్వస్థత సభలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఏ మతములు గాని ఏ కులములు గాని దూషించరాదు ద్వేషించరాదు అని మూల సిద్ధాంతాన్ని తూచా తప్పకుండా క్రీస్తు సువార్త ప్రకటించడమే తమ ముఖ్య ధ్యేయమని అమృత రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో ఓలీయుల స్వస్థత శాల ఆవరణలో పదవ వార్షికోత్సవ మహాసభలు ఆదివారం ముగిసాయి. శాల వ్యవస్థాపకులు పమ్మి అమృత అధ్యక్షతన గత మూడు రోజులుగా జరిగిన క్రీస్తు సువార్త బోధనలు రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన బోధకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైబిల్ మిషన్ మూల సిద్ధాంతం అయినటువంటి ఏ కులమును గాని ఏ మతము నుగాని దూషించరాదు ద్వేషించరాదు అని మూలాన్ని విడవకుండా క్రీస్తు మాటలను బోధించి శాంతి సన్మార్గం వైపు నడిపించడమే తమ ముఖ్య ఉద్దేశమని, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడిపించేందుకు యువత వ్యసనాలను వదిలి సన్మార్గం వైపు వెళ్ళి ముందుకు కొనసాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా పాస్టర్స్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు డేనియల్ పాల్ ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ జాన్ గ్లోరియస్, రెవరెండ్ జాన్ పీటర్సన్, రెవరెండ్ క్రాంతికుమార్, రెవరెండ్ అబ్దుల్ రజాక్, సికిలి ధనరాజ్, పాస్టర్ సువర్ణ రాజు, పాస్టర్ మధుబాబు, డాక్టర్ ఎన్.ఆర్.డి. నోవా, రెవ సత్యానందం, కె.యాకోబు, రెవ పి.యోసేపు, రెవ ఎన్.సల్మాన్ రాజు, రెవ వి.క్రిస్టాఫర్, పాస్టర్ జాకెర్యా, పాస్టర్ ఏసురత్నం, రెవ కరుణాకర్, రెవ.జెకర్యా, రెవ మధు నాయక్, రెవ బ్లెస్సి ఏలీసా, రెవ పిటర్, రెవ లాజర్, పాస్టర్ శాంతి కిరణ్, కుంచే రాజు, సరాగులు రవి కిరణ్, వెలిగట్ల రాజు, రొక్కలు ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాళ్ళ దొరబాబు జన్మదిన వేడుకలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర నాయకులు యాళ్ల దొరబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, ఆశెట్టి అది బాబు, ఆర్.వి.నాయుడు, ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, చింతలపూడి సత్తిబాబు, మోకా సుబ్బారావు, పాలూరి సత్యానందం, కర్రి చిట్టిబాబు, అయితాబత్తుల రాజశేఖర్, కాశీన ఫణింద్ర, చీకురుమిల్లి వెంకటేశ్వరరావు, లొల్ల రాంబాబు, గనిశెట్టి వెంకటేశ్వర రావు, కంకిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మారేడుమిల్లిలో జరిగిన 104 ఉద్యోగుల యూనియన్ మీటింగ్‌లో అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవనిగా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల వలలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారన్నిరు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని, అరబిందో నుండి రావాల్సిన బకాయిలు గ్రాడ్యువిటీ, ఎర్న్ లీవ్ డబ్బులు విషయంలో అన్యాయం జరిగిందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని, అదేవిధంగా ప్రస్తుత యాజమాన్యం భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగుల మీద తీవ్ర ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూ నిబంధనలను ఏ మాత్రం పాటించడం లేదన్నారు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లీప్స్ ఉద్యోగులకు అందచేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యాజమాన్యం, యూనియన్ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్, కోశాధికారి వరప్రసాద్, సభ్యులు నవీన్ శ్రీనివాస్, రంపచోడవరం, చింతూరు 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

**- పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల మధ్య స్నేహ భావం పెంపొందించడానికి కార్తీక వన సమా రాధనలు ఎంతగానో దోహదప డతాయని యువ నాయకులు బండారు సంజీవ్ అన్నారు. వారం ఆత్రేయపురం లాకుల వద్ద ఆత్రేయపురం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భ ంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు, బంధువులు, స్నేహితులు అంతా ఒకచోటకు చేరి ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు గావించారు. మహిళలకు, యువతీ యువకులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విందు వినోదాలతో కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, ఆర్యవైశ్య సంఘ నాయకులు యలమర్తి బాబ్జి శ్రీనివాస్, వెచ్చ గోపాలకృష్ణ, పులవర్తి కాశీ విశ్వనాథం, కుసుమంచి అప్పల బంగారయ్య, పట్నాల నాగరాజు,పేరూరి నాగేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.